మనం
కడప | అన్నమయ్య

# జగన్‌మోహన్‌రాజు వ్యూహానికి తొలి విజయమకుటం..

రాజంపేట పురపీఠం టీడీపీ కైవసం..!

అధిష్టానం నమ్మకాన్ని నిలబెట్టిన ఇన్‌ఛార్జ్..

ఏకగ్రీవ చైర్‌పర్సన్‌గా డాక్టర్ దొంతం గాయత్రి.. పూర్వ వైభవానికి బలమైన పునాది..!








మనం ప్రతినిధి రాజంపేట అక్టోబర్ 19

"రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రాజకీయ ప్రస్థానం సరికొత్త మలుపు తిరిగింది. టీడీపీ అధిష్టానం రాజంపేట నియోజకవర్గ బాధ్యతలను నమ్మి అప్పగించిన నాటి నుంచి ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్‌మోహన్ రాజు చేసిన అలుపెరుగని క్షేత్రస్థాయి శ్రమ నేడు రాజంపేట పురపాలక పీఠంపై పసుపు జెండాను సగర్వంగా ఎగురవేసేలా చేసింది. అధిష్టానం ఆశీస్సులు, ఇన్‌ఛార్జ్ పకడ్బందీ వ్యూహం, కార్యకర్తల సమష్టి కృషి కలగలిసి ప్రత్యర్థుల ఎత్తులను చిత్తు చేయడంతో, టీడీపీ అభ్యర్థి డాక్టర్ దొంతం గాయత్రి ఏకగ్రీవంగా చైర్‌పర్సన్‌గా ఎన్నికై విజయకేతనం ఎగురవేశారు. తొలి అడుగులోనే లభించిన ఈ అద్భుత గెలుపుతో రాజంపేట టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది.

చైర్‌పర్సన్ స్థానానికి వైసీపీ దాఖలు చేసిన నామినేషన్ల లోని లోపాలను ఎండగడుతూ ఎన్నికల అధికారుల పరిశీలనలో అవి తిరస్కరణకు గురికావడంతో, గాయత్రి ఎన్నిక లాంఛనమైంది. నాయకత్వం జగన్‌మోహన్ రాజుది అయితే విజయకేతనం ఎగురవేసింది డాక్టర్ దొంతం గాయత్రి అన్నట్లుగా సాగిన ఈ రాజకీయ ఘట్టం రాజంపేటలో టీడీపీ పూర్వ వైభవానికి అత్యంత బలమైన పునాది వేసింది. కేడర్‌ను ఏకతాటిపైకి తెచ్చి పార్టీకి రాజకీయ బలాన్ని చేకూర్చిన జగన్‌మోహన్ రాజు మార్గదర్శకత్వంలో లభించిన ఈ విజయం, పురపాలక పీఠం నుంచి రాబోయే అసెంబ్లీ లక్ష్యం వైపు పార్టీ శ్రేణులు ఉరకలెత్తేలా సరికొత్త ధైర్యాన్ని నింపింది."

### కేడర్‌ను ఏకతాటిపైకి తెచ్చిన జగన్‌మోహన్ రాజు: అధిష్టానం నమ్మకానికి నిలువెత్తు ప్రతిరూపం

నియోజకవర్గ బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచే జగన్‌మోహన్ రాజు రాజంపేటలో పార్టీ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పల్లెపల్లెకూ తిరుగుతూ, పట్టణంలోని ప్రతి వార్డులోనూ సమన్వయ కమిటీలతో చర్చిస్తూ క్షేత్రస్థాయిలో పార్టీకి కొత్త ఊపిరి పోశారు. గ్రూపు విభేదాలకు తావులేకుండా సాధారణ కార్యకర్త నుంచి సీనియర్ నాయకుల వరకు అందరినీ కలుపుకుపోతూ ముందుకు సాగారు. ఆయన రచించిన వ్యూహాత్మక ప్రణాళిక, అధిష్టానం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టాలనే పట్టుదలే నేడు మున్సిపల్ పీఠాన్ని టీడీపీ వశం కావడానికి ప్రధాన కారణమైంది. ఈ తొలి గెలుపు జగన్‌మోహన్ రాజు నాయకత్వ పటిమకు రాజకీయంగా తిరుగులేని బలాన్ని ఇచ్చింది.

### విద్యావంతురాలిగా సేవా దృక్పథం: చైర్‌పర్సన్ డాక్టర్ గాయత్రి సారథ్యంలో పురోగతి

వైద్యురాలిగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవాభావం చాటుకున్న డాక్టర్ దొంతం గాయత్రిని చైర్‌పర్సన్ అభ్యర్థిగా ఎంపిక చేయడమే జగన్‌మోహన్ రాజు రాజకీయ చాణక్యానికి నిదర్శనం. ప్రజల్లో మంచి ఆదరణ ఉన్న ఉన్నత విద్యావంతురాలిగా గాయత్రి నాయకత్వంలో రాజంపేట మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి పథంలో పయనిస్తుందన్న నమ్మకం పట్టణ ప్రజల్లో వ్యక్తమవుతోంది. మౌలిక వసతుల కల్పన, తాగునీటి ఎద్దడి నివారణ, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, ప్రజారోగ్యం-పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తూ రాజంపేటను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ఆమె సంసిద్ధత వ్యక్తం చేశారు.

### పురపీఠం నుంచి అసెంబ్లీ లక్ష్యం వైపు.. పసుపుమయమైన రాజంపేట!

ఈ ఏకగ్రీవ ఎన్నిక ప్రకటన వెలువడగానే రాజంపేట పట్టణం పసుపుమయంగా మారింది. పార్టీ శ్రేణులు భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీలు తీసి, బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ సంబరాల్లో మునిగితేలారు. "ఈ గెలుపు కేవలం ఆరంభం మాత్రమే.. జగన్‌మోహన్ రాజు నాయకత్వంలో, గాయత్రి సారథ్యంలో నవ శకం మొదలైంది" అంటూ కార్యకర్తలు ఉత్సాహంతో నినదిస్తున్నారు. పురపీఠంపై రెపరెపలాడిన పసుపు జెండా భవిష్యత్‌లో రాజంపేట నియోజకవర్గమంతటా టీడీపీకి తిరుగులేని విజయపరంపరను అందించబోతోందన్న ధీమా స్పష్టంగా కనిపిస్తోంది.



విజయసారథులకు గజమాలలతో ఘన సత్కారం: అంబరాన్నంటిన శుభాకాంక్షల వెల్లువ!

రాజంపేట పురపీఠాన్ని కైవసం చేసుకున్న అనంతరం పట్టణంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో భావోద్వేగపూరిత, ఉత్సాహభరిత దృశ్యాలు ఆవిష్కృతమయ్యాయి. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి విజయకేతనం ఎగురవేసిన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్‌మోహన్ రాజు, నూతన చైర్‌పర్సన్ డాక్టర్ దొంతం గాయత్రిలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు బ్రహ్మరథం పట్టారు.

కనువిందు చేసిన భారీ గజమాలలు: పార్టీ సాధించిన ఈ చారిత్రక విజయానికి ప్రతీకగా కార్యకర్తలు వారిద్దరినీ భారీ బంతిపూల గజమాలలతో ముంచెత్తారు. పసుపు కండువాలు, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

హోరెత్తిన నినాదాలు - విక్టరీ సంకేతాలు: నాయకులు, యువజన విభాగాలు రెండు వేళ్లతో విజయ సంకేతాన్ని (ఎఱఛ్శీతీఎ ంఱస్త్రఅ) చూపుతూ నినదించారు. "జై టీడీపీ.. జయహో జగన్‌మోహన్ రాజు" అంటూ చేసిన నినాదాలు రాజంపేట వీధులను హోరెత్తించాయి.

వెల్లువెత్తిన శుభాకాంక్షలు: వార్డుల వారీగా తరలివచ్చిన మహిళా నేతలు, కౌన్సిలర్లు, సీనియర్ కార్యకర్తలు నూతన చైర్‌పర్సన్ డాక్టర్ గాయత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. నాయకత్వాన్ని ముందుండి నడిపించిన జగన్‌మోహన్ రాజును ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ అపూర్వ సత్కార దృశ్యాలు రాజంపేటలో టీడీపీ శ్రేణుల మధ్య ఉన్న పటిష్టమైన ఐక్యతను, నాయకత్వంపై కార్యకర్తలకున్న తిరుగులేని అభిమానాన్ని ప్రపంచానికి చాటిచెప్పాయి.

జగన్‌మోహన్ రాజు వ్యూహానికి తొలి విజయమకుటం.. రాజంపేట పురపీఠం టీడీపీ కైవసం!

అధిష్టానం పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టిన ఇన్‌ఛార్జ్.. క్షేత్రస్థాయి శ్రమకు దక్కిన ఫలితం!

ఏకగ్రీవ చైర్‌పర్సన్‌గా డాక్టర్ దొంతం గాయత్రి.. రాజంపేట టీడీపీలో నూతనోత్సాహం!

నాయకత్వం జగన్‌మోహన్ రాజుది.. విజయకేతనం డాక్టర్ గాయత్రిది!

పురపీఠం ఏకగ్రీవంతో రాజంపేటలో టీడీపీకి బలమైన పునాది!

కేడర్‌ను ఏకతాటిపైకి తెచ్చిన జగన్‌మోహన్ రాజు.. లివిజయతీరాలకు చేర్చిన డాక్టర్ గాయత్రి!

చైర్‌పర్సన్‌గా గాయత్రి ఎంపిక.. జగన్‌మోహన్ రాజు వ్యూహానికి ప్రతిఫలం!

రాజంపేట పురపీఠంపై పసుపు జెండా.. టీడీపీ శ్రేణుల్లో సంబరాలు!

తొలి అడుగులోనే ఘన విజయం.. రాజంపేటలో టీడీపీ పూర్వ వైభవానికి నాంది!

అధిష్టానం ఆశీస్సులు.. ఇన్‌ఛార్జ్ వ్యూహం.. కార్యకర్తల కష్టం.. గాయత్రి ఏకగ్రీవ విజయం!

డాక్టర్ గాయత్రి ఏకగ్రీవం.. జగన్‌మోహన్ రాజు నాయకత్వానికి రాజకీయ బలం!

రాజంపేట పురపాలక పీఠం నుంచి అసెంబ్లీ లక్ష్యం వైపు టీడీపీ అడుగులు!










# లారీ ఢీకొని మహిళ మృతి..

## ఆధార్ కార్డ్ పని నిమిత్తం వెళ్లి అనంతలోకాలకు..!



ముద్దనూరు, అక్టోబర్ 19 మనం న్యూస్: చిన్న పని మీద ఇంటి నుంచి బయలుదేరిన ఆ మహిళను మృత్యువు రోడ్డు ప్రమాదం రూపంలో కబళించింది. సోదరుడితో కలిసి ద్విచక్ర వాహనంపై ఆధార్ కార్డు పని నిమిత్తం జమ్మలమడుగు పట్టణానికి వెళుతుండగా వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచింది. ఈ విషాద ఘటన సోమవారం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి సమీపంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు కమలాపురం పట్టణానికి చెందిన అంకయ్య తన అక్క తిరుపతమ్మ (35)తో కలిసి ఆధార్ కార్డు పనిమీద జమ్మలమడుగు పట్టణానికి బయలుదేరారు. వారి ప్రయాణం సాఫీగా సాగుతుందనుకున్న తరుణంలో పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద వెనుక నుంచి వచ్చిన లారీ ద్విచక్ర వాహనాన్ని ప్రమాదవశాత్తు బలంగా ఢీకొట్టడంతో తిరుపతమ్మ తన సోదరుడు గాయపడినట్లు పేర్కొన్నారు. తిరుపతమ్మ తీవ్రంగా గాయపడడంతో స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వగా సిబ్బంది కఠిన స్థలానికి చేరుకొని గాయపడిన ఇరువురిని ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స సమయంలో మహిళా మృతి చెందారు. ఈ విషాదకరమైన ఘటన చోటు చేసుకోవడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగి తేలారు. ఘటన స్థలానికి పోలీసులు పరిశీలించి ఘటన కారణాలను అన్వేషిస్తున్నారు.

# శ్రీ వాసవి మాత ఆలయంలో మహార్నవమి పూజలు




ఒంటిమిట్ట.అక్టోబర్ .19( మనం న్యూస్) : ఒంటిమిట్ట మెయిన్ బజార్లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా 9 వ రోజు అమ్మవారు వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఆలయానికి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉభయ దారుల ఆధ్వర్యంలో అమ్మవారికి సహస్రనామ అష్టోత్తర కుంకుమార్చన,నివేదన ,మంగళహారతి నిర్వహించడం జరిగింది. రాత్రి 9 గంటలకు మంత్రపుష్పం, దశ హారతులతో మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది

# మహిషాసుర మర్ధినిగా దుర్గామాత



సిద్ధవటం, అక్టోబర్ 19 మనం న్యూస్ : దేవి శరన్నవ రాశుల మహోత్స వాలు సందర్భంగా మండలంలోని సాయి నగర్ గ్రామంలోని శ్రీ బద్రావతి భావనారాయణ స్వామి సీతారామ లక్ష్మణ ఆలయంలో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గా మాత అమ్మవారు సోమవారం భక్తులకు మహిషాసుర మర్ధిని అలంకరణతో భక్తులకు దివ్యదర్శనం ఇచ్చింది ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమర్నాథ్ శర్మ మాట్లాడుతూ దేవి శరన్నవత్రుల ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా 9వ రోజు అమ్మవారికి విశేషమైనటువంటి పూజలు నిర్వహించామని పి ఆర్ బి హ్యాండ్లూమ్ అధినేత పుత్తా రామభద్రయ్య కుటుంబీకులు అమ్మవారు ఉత్సవాలకు ఉచితంగా దుర్గామాత అమ్మవారి విగ్రహాన్న సమర్పించి ఉత్సవాలకు సహకరిస్తున్నారు రాత్రికి ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొన్నారు

# దుర్గాదేవికి ప్రత్యేక పూజలు

## ఘనంగా గణపతి హోమం

సిద్ధవటం, అక్టోబర్ 19 మనం న్యూస్ : మండలంలోని ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా 9వరోజు సోమవారం దుర్గాదేవి మహిషాసుర మర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేద పండితుడు విఘ్నేశ్వర శర్మ మాట్లాడుతూ 11 నుండి ప్రారంభమైన దేవి శరన్నవ దసరా ఉత్సవాలు 9వ రోజు దుర్గాదేవి భక్తులకు మహిషా సుర మర్ధిని అలంకారంలో భక్తులకు దివ్యదర్శనం ఇచ్చిందని అమ్మవారికి గణపతి పూజ గణపతి హోమం, రుద్ర హోమం, దుర్గాదేవి హోమం లక్ష్మీ వెంకటేశ్వర హోమం, ప్రత్యేక అభిషేకాలు వంటి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించామన్నారు అమ్మవారి అనుగ్రహంతో ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు







# స్థానిక సంస్థల ఎన్నికల్లో పారదర్శకతకు పెద్దపీట వేయాలి

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి - నామినేషన్ పత్రాలను వెంటనే స్కాన్ చేసి భద్రపరచాలి

కడప, అక్టోబరు 19 మనం న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు, అవకతవకలకు తావులేకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకుడు గణేష్ కుమార్ తో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సంబంధిత రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు పాల్గొన్నారు.జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా ప్రతి నామినేషన్ కేంద్రంలో స్కానర్లు ఏర్పాటు చేయాలని, అభ్యర్థులు పత్రాలు సమర్పించిన వెంటనే వాటిని స్కాన్ చేసి డిజిటల్ రూపంలో భద్రపరిచిన తర్వాతే స్వీకరణ రసీదు అందించాలని సూచించారు. అభ్యర్థులకు అవసరమైన ధ్రువపత్రాలను ఎలాంటి జాప్యం లేకుండా జారీ చేయాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.

**నామినేషన్ పత్రాల భద్రతకు ప్రత్యేక చర్యలు**

నామినేషన్ పత్రాలు మాయమవడం, ఇతరులు తీసుకెళ్లడం వంటి ఘటనలకు అవకాశం లేకుండా అన్ని నామినేషన్ కేంద్రాల్లో స్కానర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన ప్రభుత్వ ఉత్తర్వులు, మార్గదర్శకాలను సిద్ధం చేసుకోవాలని, స్కానర్లు అందుబాటులో లేకపోతే వెంటనే సమకూర్చుకోవాలని సూచించారు. నామినేషన్ పత్రాలను డిజిటల్ రూపంలో భద్రపరిచే ప్రక్రియను అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.అభ్యర్థులు ఏ రాజకీయ పార్టీకి చెందినవారనే విషయంతో సంబంధం లేకుండా అధికారులు సమానంగా వ్యవహరించాలని, స్థానిక ప్రభావాలకు లోనుకాకుండా ఎన్నికల సంఘం నిబంధనలను అమలు చేయాలని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీలు, ఇతర స్థానిక సంస్థలకు సంబంధించిన బకాయిలు లేవనే ధ్రువ పత్రాలను సకాలంలో జారీ చేయాలని, వరుస సెలవులు ఉన్నప్పటికీ అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నామినేషన్ల దాఖలుకు పోలీసు నిరభ్యంతర ధ్రువపత్రం తప్పనిసరి కాదని, అభ్యర్థులపై నమోదైన కేసుల వివరాలను స్వీయ ధ్రువీకరణ పత్రంలో పేర్కొనాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నిబంధనలపై సంబంధిత అధికారులు స్పష్టమైన అవగాహనతో వ్యవహరించాలని సూచించారు.

**ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు కేంద్రాల గుర్తింపు**

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామగ్రి స్వీకరణ కేంద్రాలు, బ్యాలెట్ పెట్టెల భద్రపరిచే గదులు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను వీలైనంత వరకు ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్ కేంద్రాల్లో అనువైన భవనాలను గుర్తించి, అక్కడ అవసరమైన వసతులు ఉన్నాయో లేదో పరిశీలించాలని తెలిపారు.రిటర్నింగ్ అధికారులు స్వయంగా కేంద్రాలను తనిఖీ చేయడంతో పాటు, జిల్లా రెవెన్యూ అధికారులు కూడా పరిశీలించి నివేదికలు అందించాలని ఆదేశించారు. ప్రతి మండలంలో ఎంపీటీసీ స్థానాల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన ఓట్ల లెక్కింపు గదులను గుర్తించాలని, గత సాధారణ ఎన్నికల్లో వినియోగించిన కేంద్రాలు అనుకూలంగా ఉంటే వాటిని కూడా పరిశీలించాలని సూచించారు. గుర్తించిన తొమ్మిది గదులతో పాటు, బ్యాలెట్ పెట్టెల భద్రతకు, ఓట్ల లెక్కింపునకు అవసరమైన గదుల అనుకూలతను పరిశీలించి, అన్ని ఏర్పాట్లపై మరుసటి రోజు సాయంత్రంలోగా తుది నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు.

**ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి: జిల్లా పరిశీలకుడు**

స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకుడు గణేష్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల ప్రక్రియను పరిశీలకులు నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల సంఘం ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేయాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, తదుపరి కార్యాచరణను నోడల్ అధికారులు దృశ్య ప్రదర్శన ద్వారా వివరించారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం పూర్తి చేసి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారులను ఆదేశించారు.

# జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ప్రశంసలు






కడప, అక్టోబరు 19 మనం న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాలో నెలకొన్న పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొంటూ, జిల్లా యంత్రాంగం తక్షణమే చేపట్టిన చర్యలకు గాను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా అభినందించారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర రాజధాని నుంచి.. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కడప కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, తోపాటు.. ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకుడు గణేష్ కుమార్, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా హాజరయ్యారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో అర్బన్ లోకల్ బాడీ ఎన్నికల ప్రక్రియలో మైదుకూరులో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో.. జిల్లా యంత్రాంగం తక్షణం తీసుకున్న నిర్ణయాలు, వెంటనే పోలీస్ యంత్రాంగంతో కలిసి నామినేషన్ కేంద్రాలను పరిశీలించింది. ఎన్నికల కమిషన్ నిబంధనలు ఉల్లంఘించి, రాజ్యాంగ విరుద్ధ చర్యలకు పాల్పడిన 10 మందిని గుర్తించి అరెస్టులు, కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం వంటి చర్యలల్లో జిల్లా యంత్రాంగం సమయస్ఫూర్తికి రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ "గుడ్ వర్క్ డన్" అని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ప్రశంసించారు. జిల్లా యంత్రాంగం, పోలీసు యంత్రాంగం తక్షణ స్పందన, సమన్వయ తీరు అభినందనీయం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అన్ని జిల్లాల్లో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను తీసుకుంటూ, భద్రతాపరమైన చర్యలను మరింత పటిష్ఠంగా కొనసాగించాలని సూచించారు. ఇటీవల పూర్తయిన నామినేషన్ల ప్రక్రియ, త్వరలో జరగనున్న పోలింగ్ ఏర్పాట్లు, భద్రతా చర్యలపై చర్చించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కడప వంటి సున్నితమైన జిల్లాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన అదనపు పోలీసు బలగాలను ఇతర ప్రాంతాల నుంచి సమకూర్చుకోవాలని, జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు తెలియజేయాలని, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఓటర్లలో నమ్మకాన్ని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు, సంబంధిత ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండూరు అజయ్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



పెనగలూరు(అక్టోబర్ 19),మనంన్యూస్: వైసీపీ కడప పార్లమెంట్ పరిశీలకులు కొండూరు అజయ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పెనగలూరు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.

సోమవారం మండల పరిధిలో కొండూరు అజయ్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కేకులు కత్తిరించి ప్రజలకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొండూరు విజయ్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట అక్టోబర్ 19(మనం న్యూస్) దేవీ శరన్నవరాత్రుల తొమ్మిదవ రోజు మహోత్సవాల్లో భాగంగా సాయంత్రం రాజంపేట పట్టణంలోని అమ్మవారి శాల యందు వెలసియున్న శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు అమ్మవారిని దర్శించుకున్నారు.
అంతకుముందు ఆలయానికి విచ్చేసిన జగన్ మోహన్ రాజు కి ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు శాస్త్రోక్తంగా ఘన స్వాగతం పలికి, అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ.. మహిషాసుర మర్దిని రూపం లో ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దివ్య అనుగ్రహంతో ప్రజలందరికీ ధైర్యం, విజయం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్లపై అఖిలపక్ష సమావేశం

వీరబల్లి:వీరబల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో నేడు ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియపై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు నామినేషన్ల దాఖలు, అభ్యర్థుల అర్హతలు, నామినేషన్ పత్రాల పరిశీలన, ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారి మహేష్, ఎంపీడీఓ శ్రీ గౌస్ బాషా గారు, మండల స్వర్ణ గ్రామాధికారి జ్యోతీశ్వరరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు నామినేషన్ పత్రాలను పూర్తి వివరాలతో నింపి, నిర్దేశించిన గడువులోగా సమర్పించాలని సూచించారు. నామినేషన్ల దాఖలు సమయంలో ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాలని తెలిపారు.



**నామినేషన్ల దాఖలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

1. నామినేషన్ పత్రాల్లో అభ్యర్థి పేరు, చిరునామా తదితర వివరాలను స్పష్టంగా, సంబంధిత అధికారిక రికార్డులకు అనుగుణంగా నమోదు చేయాలి.
2. నామినేషన్ పత్రాలపై అవసరమైన సంతకాలు ఉండేలా చూసుకోవాలి.
3. ఎన్నికల నిబంధనల ప్రకారం అవసరమైన ధ్రువపత్రాలను జత చేయాలి.
4. అభ్యర్థులు పోటీకి అవసరమైన అర్హతలను కలిగి ఉండాలి. చట్టపరమైన అనర్హతలు వర్తిస్తాయేమో ముందుగానే పరిశీలించుకోవాలి.
5. రాజకీయ పార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థులు పార్టీ అధికారిక అభ్యర్థిత్వానికి సంబంధించిన Form A, Form B పత్రాలను వర్తించే నిబంధనల ప్రకారం నిర్దేశిత గడువులోగా సమర్పించాలి.

**నామినేషన్ల తిరస్కరణకు దారితీసే అంశాలు**

నామినేషన్ పత్రాల్లో తప్పనిసరి వివరాలు లేకపోవడం, అవసరమైన సంతకాలు చేయకపోవడం, వర్తించే నిబంధనల ప్రకారం సమర్పించాల్సిన పత్రాలను సమర్పించకపోవడం, అభ్యర్థికి చట్టపరమైన అనర్హత ఉండటం వంటి అంశాలు నామినేషన్ తిరస్కరణకు కారణమయ్యే అవకాశం ఉందని అధికారులు వివరించారు. నామినేషన్ల పరిశీలన సమయంలో సంబంధిత ఎన్నికల చట్టాలు, నిబంధనలు మరియు అధికారిక మార్గదర్శకాల ప్రకారమే నిర్ణయాలు తీసుకుంటారని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని అధికారులు కోరారు. నామినేషన్ల దాఖలుకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి, అధికారిక సూచనలను పాటించాలని తెలిపారు.



# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

## రిటర్నింగ్ అధికారి కృష్ణయ్య

సిద్దవటం, అక్టోబర్ 19 మనం న్యూస్ : సిద్దవటం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు మండల ప్రత్యేక అధికారి, రిటర్నింగ్ అధికారి కృష్ణయ్య తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు భద్రతను కట్టుదిట్టం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సిద్దవటం మండలంలో 18 గ్రామ పంచాయతీలు, 40 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 11 ఎంపీటీసీ స్థానాలు, ఒక జెడ్పీటీసీ స్థానం, 18 గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థితో పాటు ప్రతిపాదకుడు, మరొకరు కలిపి మొత్తం ముగ్గురికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి ఒక సీఐ, ఒక ఎస్సైతో పాటు 47 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు రిటర్నింగ్ అధికారి ఎన్.ఎన్. కృష్ణయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఫణి రాజకుమారి, సిద్దవటం ఎస్సై హారిక, డిప్యూటీ ఎంపీడీఓ మెహెతాబ్ యాస్మిన్, ఏఓ సోమశేఖర్, పోలీసులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణదారులు సమయపాలన పాటించాలి

## ఎక్సైజ్ సీఐ రాజశేఖర్

సిద్ధవటం అక్టోబర్ 19 మనం న్యూస్ : స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని మద్యం షాపుల లైసెన్స్ దారులు సమయపాలన దిశగా మద్యం అమ్మకాలు చేపట్టాలని ఎక్సైజ్ సిఐ రాజశేఖర్ పేర్కొన్నారు మండల కేంద్రమైన సిద్ధవటం లోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం లో ఆయన సోమవారం మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ఎక్సైజ్ పరిధిలోని ఒంటిమిట్ట, సిద్ధవటం, అట్లూరు మండలాల్లో 6 మద్యం దుకాణాలు ఉన్నాయని లైసెన్స్ దారులు తప్పనిసరిగా సమయపాలన దిశగా మద్యం విక్రయాలు చేపట్టాలన్నారు స్థానిక ఎన్నికల దృష్టిలో పెట్టుకొని కట్టుదిడ్డమైన ఏర్పాట్లు చేస్తున్నామని అక్రమ మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నారాయణ స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

# మనం న్యూస్ వార్తకు స్పందించిన అధికారులు

## మైలపల్లి పంచాయతీ పరిధిలోనీ వీధి దీపాలకు మరమ్మతులు



చిట్వేలి అక్టోబర్ 19 మనం న్యూస్: మండల పరిధిలోని మైలపల్లి పంచాయతీ ఎం.రాచపల్లి గ్రామంలో వీధి దీపాలు వెలగక కటిక చీకట్లో ఎం.రాచపల్లి గ్రామం అనే శీర్షిక మనం న్యూస్ వార్త ద్వారా ప్రచురితమైన సందర్భంగా అధికారులు స్పందించి సోమవారం మైలపల్లి పంచాయతీ పరిధిలోని వీధి దీపాలకు మరమ్మత్తులు నిర్వహించారు. గత కొన్ని రోజుల నుండి వీధి దీపాలు వెలగక ఎం.రాచపల్లి గ్రామ ప్రజలు, అలాగే మైలపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామ ప్రజలు కటిక చీకట్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనంతరం మనం న్యూస్ వార్తకు స్పందించి మరమ్మత్తులు చేపించిన మండల సంబంధిత అధికారులకు, పంచాయతీ అధికారులకు, మనం న్యూస్ యాజమాన్యానికి మైలపల్లి పంచాయతీలోని ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రామచంద్రయ్యకు రూ.2.40 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత: జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు








మనం ప్రతినిధి రాజంపేట అక్టోబర్ 19: మన్నూరు నీటి సంఘం అధ్యక్షుడు నారదాసు రామచంద్రయ్య కు మంజూరైన రూ.2.40 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కును జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు అందజేశారు. రాజంపేటలోని యల్లటూరు భవన్‌లో కూటమి నాయకులు, జనసైనికుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆపదలో ఉన్న బాధితుడికి ప్రభుత్వం నుంచి సకాలంలో ఆర్థిక సాయం అందేలా చొరవ చూపిన యల్లటూరు శ్రీనివాసరాజు ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్‌ఫండ్ కొండంత భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా అండగా ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా ముందుంటామని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అత్యవసర వైద్య సాయం సకాలంలో చేరేలా నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.